# ACHARYA N G RANGA AGRICULTURAL UNIVERSITY
# AGRICET-2014
## AGRICULTURE

**1. ఈ క్రింది ఖాళీలను సరియైన సమాధానముతో పూరింపుము** **50×1=50**

1. రెక్కల పురుగు దశలో మాత్రమే పంటకు హాని చేయు లెపిడోప్టెరా కీటకం.....................................
2. నేల భౌతిక ధర్మాలలో శాశ్వతమైనది..................................
3. అరటిలో బంచీటాప్ అనే వెర్రి తెగులును వ్యాప్తి చేయు కీటకము యొక్క శాస్త్రీయ నామము.................................
4. ఎంబియోప్టెరాకు చెందిన కీటకాలను.......................................అంటారు.
5. ఇమిడాక్లోప్రిడ్అనే కీటకాలను......................................అంటారు.
6. ఆలుగడ్డ దుంపలకు ఎండ తగిలినట్లయితే .......................................అనే పదార్థము తయారవుతుంది.
7. గాలిలోని ఆవిరి నీటి బిందువులుగా మారునప్పుడు గల ఉష్ణోగ్రతను...........................................అంటారు.
8. లూసెర్న్‌లో పరాగ రేణువులను నిర్జీవము చేయుటకు ఉపయోగించు రసాయనము.............................................
9. ప్రత్తిలో లింట్ మరియు చెత్తను వేరుచేయుటకు........................................పరికరం ఉపయోగిస్తారు.
10. శిలీంద్రాలను చంపకుండా వాటి ఎదుగుదలను మాత్రమే నిరోధించే శిలీంధ్రనాశకాలను..................................అంటారు.
11. ఉల్లిలో ఘాటు వాసన.....................................అనే పదార్థము వలన వస్తుంది.
12. ప్రత్తిలో గుడ్డిపూలు.........................................పురుగు వల్ల ఏర్పడును.
13. నల్లటి క్యారెట్ నుండి.......................................అనే ద్రావకము తయారు చేస్తారు.
14. మరొక యూనిట్ చలాంక ఉత్పాదకం మార్చడం ద్వారా మొత్తం ఉత్పత్తిలో కలిగే మార్పులను...........................అంటారు.
15. వంద కిలోల అమ్మోనియం వల్ల ఏర్పడే ఆమ్లత్వాన్ని తటస్థం చేయడానికి.....................కిలోల కాల్షియం కార్బొనేట్ వేయాలి.
16. పునఃసంయోజక డిఎన్ఎ సాంకేతిక ప్రక్రియను ఉపయోగించి ప్రయోగశాలలో సృష్టించే మొక్కలను.............................. మొక్కలు అంటారు.
17. ఇండియన్ జిన్సింగ్‌గా పిలువబడే ఔషధ మొక్క...........................................
18. రబ్బరు రోలర్ షెల్లర్‌లోని రెండు రోలర్ల మధ్య వేగము .........................................నిష్పత్తిలో వుండును.
19. కుసుమ పంటను ఏదైనా పంటలో అంతర పంటగా వేసినప్పుడు ఎకరానికి ............................కిలోల విత్తనం వేసుకోవాలి.
20. ఒకటి కంటే ఎక్కువ రోజులు పట్టే సర్వేలో స్థానములను గుర్తించుటకు................................పటమును ఉపయోగించాలి.
21. కంప్యూటర్ కీబోర్డ్‌పై అతిపెద్ద కీ.......................................
22. సీజను మధ్యలో సవరించుట (Mid season correction)ను.....................................నెలల్లో పాటిస్తారు.
23. 92 కిలోల భాస్వరం పంటకు అందించడానికి...............................కిలోల డై అమ్మోనియం ఫాస్ఫేట్ (D.A.P) వేయాలి.
24. గ్లోసా మరియు పారాగ్లోసా కలయిక వలన......................................ఏర్పడును.
25. జొన్నలో డౌనీమిల్డ్యూ తెగులు కలుగజేసే శిలీంధ్రం శాస్త్రీయ నామము......................................
26. ఫైటోప్లాస్మాలలో కణకవచం..........................................లతో నిర్మింపబడును.
27. మెటలాక్సిల్ శిలీంధ్రనాశని.........................................వర్గానికి చెందినది.
28. నీటిలో కరిగే భాస్వరం ఎరువులలో భాస్వరం ..................................రూపంలో ఉంటుంది.
29. డీజిల్ కెలోరిఫిక్ విలువ...................................కేలరీస్/కిలోలు.
30. విత్తన ప్రమాణాల ప్రకారం ప్రత్తిలో ఉండవలసిన కనీస మొలక శాతం..........................................
31. క్వారంటైన్ ప్రాముఖ్యత గల మామిడిని ఆశించే పురుగు యొక్క శాస్త్రీయ నామము........................................
32. ఒకవైపు మాత్రమే ముద్రించబడి ఒక విషయానికి సంబంధించిన ప్రత్యేక సమాచారాన్ని..................................అంటారు.
33. రాగి మూలకము......................................విటమిన్ తయారీకి ఉపయోగపడుతుంది.
34. వేరుశనగలో గుత్తి రకాల కాలపరిమితి తీగ మరియు ప్రాకే రకాలతో పోల్చితే .......................................ఉండును.
35. మామిడి తోటల్లో పసుపును సాగు చేసినప్పుడు పసుపును.......................................దూరంలో విత్తుకోవాలి.
36. మిరపలో .............................పురుగు ఆశించినప్పుడు కాయలు ముడుచుకొని పోయి పూర్తిగా అభివృద్ధి చెందకుండా వంకర టింకరగా మారుతాయి.

ACHIEVERS AGRICET ACADEMY

37. ఒక జిల్లాలో నిరంతరాయమైన వ్యవసాయాభివృద్ధి కొరకు పనిచేసే ముఖ్యమైన వ్యవసాయదారులు సమాజమే......................
38. ఒక హెక్టారు సెం.మీ అనగా.......................................లీటర్ల నీరు.
39. ఒక పరిశ్రమ ఒకే ప్రాంతంలో కేంద్రీకరించబడటం వల్ల కలిగే ఆదాలను.................................అంటారు.
40. ఇంజను సక్రమముగా పనిచేయుటకు రేడియేటర్ ఉష్ణోగ్రత................................°C గా వుండాలి.
41. అరటిలో.....................................ఆకులు గల పిలకలను నాటుటకు ఎంపిక చేసుకోవాలి.
42. శ్రవణ దృశ్య పరికరాలను అనుభవాల శంకువు రూపంలో అమర్చిన శాస్త్రవేత్త ..........................................
43. శ్రీవరి సాగులో (SRI) శ్రీ అనగా.....................................
44. పోషకాలు సాగు నీటితో మరియు వర్షపు నీటితో కరిగి లోపలి పొరలలోకి ఇంకిపోవడాన్ని ..................అని వ్యవహరిస్తారు.
45. వెలుతురు అవసరమైన విత్తనాలలో సుప్తావస్థను తొలగించి చీకటిలో మొలకెత్తుటకు ఉపయోగించే రసాయనము..................
46. భారతదేశంలో ఫ్రూట్ ప్రోడక్ట్ ఆర్డర్ (ఎఫ్.పి.ఓ) ను .................................సంవత్సరంలో ప్రారంభించారు.
47. ఫ్రెడరిక్ నిఖాల్సన్ .................................నినాదముతో జర్మనీ తరహాలోనే భారతదేశములో కూడా సహకార బ్యాంకులను నెలకొల్పవచ్చునని తన రిపోర్టును యిచ్చెను.
48. కాలువ యొక్క అడ్డుకోత వైశాల్యమునకు మరియు తడిసిన పరిధికి గల నిష్పత్తిని .......................................అంటారు.
49. క్యాన్సర్ మరియు గుండె జబ్బుల నివారణకు పొగాకు నుండి లభించే ............................అనే పదార్థాన్ని ఉపయోగిస్తారు.
50. ఇండయన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్ కో ఆపరేటివ్ లిమిటెడ్ ..........................................ప్రాంతంలో ఏర్పరిచారు.

**II. ఈ క్రింది ప్రశ్నలకు 4 సమాధానాలు ఇవ్వబడినవి. అందులో సరియైన సమాధానమును గుర్తించి ఆ ప్రశ్నకు ఎదురుగా ఉన్న ( ) బ్రాకెట్‌లో మార్కు చేయగలరు. 50×1=50**

1. శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఏ పంటను మాఘీ పంటగా సాగు చేస్తారు ( )
ఎ) జొన్న బి) కుసుమ సి) ప్రొద్దుతిరుగుడు డి) నువ్వులు
2. ముంపు నీటికి అనువైన వరి రకాల పై పరిశోధన ఈ క్రింది వ్యవసాయ పరిశోధనా స&థానంలో జరుగుతున్నది ( )
ఎ) మారుటేరు బి) రాగోలు సి) బాపట్ల డి) పూళ్ళ
3. ప్రొద్దుతిరుగుడు పంటను 60సెం.మీ × 30సెం.మీ దూరంలో విత్తినప్పుడు ఒక హెక్టారులో ఉండే మొక్కల సాంద్రత( )
ఎ) 45,555 బి) 55,555 సి) 65,555 డి) 75,555
4. వ్యక్తి యొక్క పరిపూర్ణ జ్ఞానము మరియు సామర్థ్యాన్ని గుర్తించి అతనిని నాయకుడిగా ఈ పద్ధతిలో ఎన్నుకుంటారు ( )
ఎ) ఎన్నిక పద్ధతి బి) వర్కషాప్ సి) సోషియోమెట్రి డి) చర్చా పద్ధతి
5. సంస్థ ఈ క్రింది స్థానములో గరిష్ఠ లాభములు ఆర్జించును ( )
ఎ) ఉపాంతరాబడి=ఉపాంత వ్యయం బి) ఉపాంత రాబడి > ఉపాంత వ్యయం
సి) ఉపాంత రాబడి < ఉపాంత వ్యయం డి) ఎ మరియు బి
6. నిల్వ చేసిన ధాన్యం గింజ లోపల ఈ క్రింది పురుగు ఆశించి వజద్ధి చెందును ( )
ఎ) ఎరుపు రంగు పిండి పురుగు బి) కాప్రా పెంకు పురుగు
సి) రంపపు పళ్ళ పురుగు డి) బియ్యం ముక్కు పురుగు
7. ఒకశాతం 200లీటర్ల బోర్డోమిశ్రమం తయారు చేయటానికి కావలసిన కాపర్ సల్ఫేట్ సున్నం మరియు నీటి మోతాదు( )
ఎ) కాపర్ సల్ఫేట్ 1కిలో + సున్నం 1కిలో + నీరు 500 లీటర్లు
బి) కాపర్ సల్ఫేట్ 2కిలో + సున్నం 2కిలో + నీరు 100 లీటర్లు
సి) కాపర్ సల్ఫేట్ 1కిలో + సున్నం 1కిలో + నీరు 200 లీటర్లు
డి) కాపర్ సల్ఫేట్ 2కిలో + సున్నం 2కిలో + నీరు 200 లీటర్లు
8. USDA వర్గీకరణ ప్రకారం నేలలో గల అంతర్భాగాల సంఖ్య ( )
ఎ) 4 బి) 8 సి) 7 డి) 10
9. వరిలో పునాది విత్తనం కొరకు పాటించవలసిన దూరం ( )
ఎ) 100 మీ బి) 400 మీ సి) 200 మీ డి) 500 మీ
10. భారతదేశంలో మొట్టమొదటిసారిగా పంచాయితీరాజ్ వ్యవస్థ ఈ రాష్ట్రంలో ఏర్పడినది ( )
ఎ) కేరళ బి) ఆంధ్రప్రదేశ్ సి) రాజస్థాన్ డి) మద్రాస్
11. ఈ క్రింది వాటిలో లెక్కించలేనటువంటి (Uncountable) నామవాచకమునకు ఉదాహరణ ( )



ACHIEVERS AGRICET ACADEMY

ఎ) City    బి) Oxygen    సి) Man    డి) Chain

12. రోటినోన్ అను కీటకనాశనిని ఈ క్రింది మొక్క వేళ్ళ నుండి సేకరిస్తారు ( )

ఎ) క్రిసాంథిమమ్    బి) పొగాకు    సి) డెర్రిస్    డి) టేఫ్రోసియా

13. ఆ క్రింది వాటిలో అలంకరణ మొక్కలను 3-4 అడుగుల ఎత్తు వరకు కత్తిరించడాన్ని ఏమంటారు ( )

ఎ) కంచె    బి) హెడ్జ్    సి) ఎడ్జ్    డి) అర్చ్

14. చందన అను నువ్వు రకం ఏ తెగులును తట్టుకుంటుంది ( )

ఎ) బాక్టీరియా మచ్చ తెగులు    బి) ఫిల్లోడి    సి) ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు    డి) బూడిద తెగులు

15. బంతి నాటిన ఎన్ని రోజులకు పించింగ్ చేస్తే దిగుబడి పెరుగుతుంది ( )

ఎ) 20    బి) 30    సి) 40    డి) 50

16. పల్లాకు తెగులును తట్టుకునే మినుము రకం ( )

ఎ) ఎల్.బి.జి-17    బి) పి.యు-31    సి) టి-9    డి) ఎల్.బి.జి-752

17. వేరుశనగలో వేరుపురుగు ఏదశలో నిద్రావస్థలో ఉంటుంది ( )

ఎ) లద్దె పురుగు    బి) గుడ్డు దశ    సి) కోశస్థ దశ    డి) తల్లి పురుగు

18. భూగర్భజలంలో అధిక నైట్రేట్లు కరిగియుండటం వలన ఏర్పడే కాలుష్యాన్ని ఏమంటారు ( )

ఎ) ఫ్ర్యూటిఫికేషన్    బి) ఫర్టిగేషన్    సి) యూట్రిఫికేషన్    డి) నైట్రిఫికేషన్

19. చెఱకు రసం ఏ మొక్క వేర్లు మరియు కాండము నుండి వచ్చిన రసంను శుభ్రపరచడానికి ఉపయోగిస్తారు ( )

ఎ) టమాట    బి) మిరప    సి) బెండ    డి) వంగ

20. చెఱకు మరియు ప్రత్తి పంటలకు ఈ క్రింది వాటిలో ఏ హరిత ఎరువులను వేయాలి ( )

ఎ) సహజీవనం అవసరమైనవి    బి) సహజీవనం అవసరం లేనివి

సి) ఎ మరియు బి    డి) పైవేవీ కావు

21. చతురస్ర పద్ధతిలో కంటే షడ్భుజ పద్ధతిలో ఎంత శాతము చెట్లు ఎక్కువగా వుంటాయి ( )

ఎ) 20    బి) 15    సి) 45    డి) 10

22. ఆ క్రింది వాటిలో ఏ పంచవర్ష ప్రణాళికలో ఏకగవాక్ష పద్ధతి ద్వారా ఋణాలు అందించడం జరిగినది ( )

ఎ) ఐదవ    బి) ఆరవ    సి) ఏడవ    డి) ఎనిమిదవ

23. 500మీ. పొడవు. 10 సెం.మీ వ్యాసము, జల వేగము గంటకు 9 కి.మీ స్థిరాంక గుణకము 0.005 అయిన పైపులో రాపిడి వలన కలుగు తల నష్టము ( )

ఎ) 21.8    బి) 31.8    సి) 32.8    డి) 41.8

24. పసుపు దుంపకుళ్ళు మరియు వివిధ పంటలలో బూజు తెగుళ్ళ (డౌనీమిల్డ్యూ) నివారణకు వాడే అంతర్వాహిక శిలీంధ్రనాశిని ( )

ఎ) మెటలాక్సిల్    బి) బెనోమిల్    సి) కార్బెండజిమ్    డి) విటావ్యాక్స్

25. చర అను పాతాల సూత్రంలోని మొదటి దశలో ఉత్పత్తి వ్యాకోచత్వము ఈ క్రింది విధముగా ఉండును ( )

ఎ) 1 కంటే తక్కువగా    బి) 1 కంటే ఎక్కువగా    సి) 0 గా ఉండును    డి) 0 కన్నా తక్కువగా ఉండును

26. తెల్ల చౌడు నేలలను సమస్యాత్మక భూములుగా పరిగణించడానికి ముఖ్య కారణము ఏది ( )

ఎ) నత్రజని ఎక్కువ    బి) లవణశాతం ఎక్కువ    సి) సోడియం శాతం ఎక్కువ    డి) మురుగు నీటి సమస్య ఎక్కువ

27. ఒకే కుటుంబానికి చెందిన వివిధ మొక్కలను ఆశించే పురుగులను ఏమంటారు ( )

ఎ) మోనోఫాగస్    బి) పాలీఫాగస్    సి) ఒలిగోఫాగస్    డి) ఏదీకాదు

28. మొక్కలలో పరపరాగ సంపర్కము, ఫలదీకరణములో కీలక పాత్ర వహించే పోషకము ( )

ఎ) మాలిబ్డినము    బి) క్లోరిన్    సి) మాంగనీస్    డి) బోరాన్

29. బ్రోమోడయోలోన్ దేనిని నివారించును ( )

ఎ) పేనుబంక    బి) ఎర్రనల్లి    సి) ఎలుకలు    డి) నులి పురుగులు

30. విస్తరణ కార్యకర్తచే ఎక్కువ సంఖ్యలో ప్రజలకు పంపబడ్డ లేఖ ( )

ఎ) పాంప్లెట్    బి) మడత పత్రాలు    సి) సర్క్యులర్ లెటర్    డి) న్యూస్‌లెటర్లు

31. సజ్జలో ఏ మేల్ స్టెరైల్ (Male sterile) ను ఉపయోగించి సంకర రకాలను తయారు చేశారు ( )



ACHIEVERS AGRICET ACADEMY

ఎ) Tift 23A బి) Norin 10 సి) Dee-gee-Woogen డి) ఏదీకాదు

32. నులి పురుగులను అరికట్టడానికి ప్రధాన పంటతో పాటు ఈ పంటను సాగు చేయాలి ( )

ఎ) బంతి బి) ఆముదం సి) బెండ డి) మిరప

33. ఈ క్రింది పంటల్లో ఏది అధిక భాస్వరం ఎరువులకు స్పందిస్తుంది ( )

ఎ) వరి బి) మొక్కజొన్న సి) వేరుశనగ డి) ప్రత్తి

34. నీటికన్నా ఎక్కువ సాంద్రత గల ద్రవ పదార్థములను ఒక చోట నుండి మరియొక చోటికి పంపుటకు ఉపయోగించు పంపు ( )

ఎ) రోటరీ పంపు బి) సెంట్రీఫ్యూగల్ పంపు సి) జెట్ పంపు డి) టర్బైన్ పంపు

35. సంపీడన స్ప్రేయర్‌లో ఎంత వరకు పిచికారీ చేయవలసిన రసాయన ద్రావణంను నింపాలి ( )

ఎ) 1/2 వంతు బి) 1/4 వంతు సి) 1/4 వంతు డి) ఏదీకాదు

36. హారిజాంటల్ ఎయిర్‌ఫ్లో సిస్టమ్‌లో ఫ్యాన్‌కు ఫ్యాన్‌కు మధ్య ఉండవలసిన దూరము ( )

ఎ) 15 మీ బి) 15 సెం.మీ సి) 150 మీ డి) 150 సెం.మీ

37. ఉపరితల నేలల్లో గట్టి పొరలు ఉన్నచో ఈ గుంతలు తీస్తారు ( )

ఎ) కాంటూరు ట్రెంచ్ బి) డబుల్ ట్రెంచ్ సి) రిడ్జ్ డిచ్ డి) సాసర్‌షేప్ పిట్స్

38. ఉపరితల ఆవరణము (surface area) ఈ మట్టి రేణువులలో ఎక్కువగా వుంటుంది ( )

ఎ) ముతక ఇసుక బి) బంక మట్టి సి) ఒండ్రు మట్టి డి) అతి సన్నని ఇసుక

39. నదులలోను, కాల్వలలోను నీటి ప్రవాహ వేగాన్ని కనుగొనుటకు ఉపయోగించు పరికరము ( )

ఎ) కరెంటు మీటర్ బి) వాటర్ మీటర్ సి) తేలియాడు బెండ డి) థర్మామీటర్

40. ఒక ఎకరం వరి పంటను పండించడానికి అవసరమయ్యే నీటితో ఎన్ని ఎకరాల ఆరుతడి పంటలను సేద్యం చేయవచ్చును ( )

ఎ) 1-2 బి) 3-4 సి) 5-6 డి) 7-8

41. తూనీగలు ఏ క్రమానికి చెందినవి ( )

ఎ) ఫాస్మిడా బి) ఓడోనేటా సి) ఐసోప్టెరా డి) డిక్టియాప్టెరా

42. మొక్కల సాంద్రత ఎక్కువైనప్పుడు సింకు పరిమాణం ( )

ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది సి) మారదు డి) సున్నాను సమీపిస్తుంది

43. ఈ క్రింది వాటిలో ఏ కలుపు మొక్కను ఔషధ మొక్కగా ఉపయోగిస్తారు ( )

ఎ) చికోరం బి) టైఫా సి) సక్కారం డి) బిళ్ళగన్నేరు

44. నేషనల్ బొటానికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఎక్కడ ఉన్నది ( )

ఎ) హైదరాబాద్ బి) బెంగుళూరు సి) ఢిల్లీ డి) లక్నో

45. రంగులేని పదార్థాల నిల్వలో ఉపయోగించే ప్రిజర్వేటివ్ ( )

ఎ) సోడియం బెంజోయేట్ బి) పొటాషియం మెటా బైసల్ఫేట్

సి) కాపర్ ఆక్సైడ్ డి) సోడియం ఆక్సైడ్

46. వేరుశనగలో విత్తన వృద్ధి నిష్పత్తి ( )

ఎ) 1:8 బి) 1:20 సి) 1:30 డి) 1:40

47. ఏక సంకరరములోని (F1) జన్యు నిష్పత్తి ( )

ఎ) 3:1 బి) 1:3 సి) 1:2:1 డి) 9:3:3

48. ఈ క్రింది వాటిలో ధనవ్యయానికి ఉదాహరణ ( )

ఎ) శాశ్వత సిబ్బంది జీతభత్యాలు బి) యంత్రాల కొనుగోలు ఖర్చుపైన వడ్డీ

సి) విత్తనము కొనుగోలు ఖర్చు డి) ఎ మరియు బి

49. దోస కాయనాశించు ఈగ యొక్క జజీవిత చరిత్రలో కోశస్థదశ ఎక్కడ వుంటుంది ( )

ఎ) కాండా బి) వేర్లు సి) మట్టిలో డి) పండు

50. చేతితో నడుపు ఫ్లైవీల్ టైపు చొప్ప నరుకు యంత్రం వేగము నిమిషమునకు ( )

ఎ) 50.rpm బి) 70. rpm సి) 40. rpm డి) 100. rpm



ACHIEVERS AGRICET ACADEMY